RNI No - APTEL/2022/81596

janodaya


# జనోదయ

కరీంనగర్ బుధవారం 18.03.2026 సంపుటి : 03 సంచిక : 100 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Monday 16.03.2026 Volume: 03 Issue 100 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి ఆహ్వానం 8074124190 9618616110 మానసాని కృష్ణా రెడ్డి వాస్తవం,జనోదయ తెలుగు దినపత్రికల ప్రధాన సంపాదకులు Manasani Krishna Reddy



## రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ,

ఆర్థిక,సామాజిక,సాహిత్య

వ్యాసాలతోపాటు

ఇతర వార్తల కవరేజీ

సమాచారాన్ని పంపడానికి

## ఆహ్వానం

8074124190

9618616110




## మానసాని కృష్ణా రెడ్డి

### వాస్తవం,జనోదయ

తెలుగు దినపత్రికల

ప్రధాన సంపాదకులు

Manasani Krishna Reddy



# జగిత్యాలలో రాజకీయ వేడి

**జీవన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు**

జనోదయ : జగిత్యాల ప్రతినిధి,మార్చి 17

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్పై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. జీ వన్ రెడ్డి మాట్లాడుతూ,"నాలుగు దశాబ్దాలుగా ఉన్న అనుబంధాన్ని విడిచిపెట్టాలని ఎవరూ కోరుకోరు. నేను పార్టీని వీడా లనే ఆలోచనలో లేను. కానీ ఆ పరిస్థితి రావ డానికి కారణం ఎవరో ప్రజలకు తెలుసు" అని అన్నారు. సంజయ్ వ్యాఖ్య లను ఆయన "హాస్యాస్పదం"గా అభివ ర్ణించారు. ఎమ్మెల్యే ప్ర భుత్వం తో కలిసి పనిచేయడం సహ జమే కానీ, కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం సరైంది కాదని ఆయన స్పష్టం చేశారు. "కలిసి పని చేస్తున్నాననే పే రుతో నామినేటెడ్ పోస్టుల్లో జోక్యం చేసుకోవడం, కార్యకర్తల హక్కులను దెబ్బతీయడం జరుగు తోంది" అంటూ విమర్శిం చారు.జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ చరిత్రను గుర్తు చేస్తూ, "1 995లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జగిత్యాల, మల్యాల, కోడి మ్యాల ప్రాంతాల్లో కాంగ్రెస్ విజయాలు సాధించింది. 2019 మినహా అన్ని ఎన్నికల్లో పార్టీ విజయం సాధించింది" అన్నా రు. కాంగ్రెస్ ఐక్యతకు జగిత్యాల నిలువెత్తు నిదర్శనం అని చెప్పారు.అక్రమ నిర్మాణా ల అంశాన్ని ప్రస్తావిస్తూ, జిల్లా కలె క్టర్ ఆదేశాలు ఉన్నప్ప టికీ యావర్ రోడ్డుపై నిర్మాణాలు తొల గించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశా



రు. పెట్రోల్ బంక్ పేరిట జరిగిన ఆక్ర మణలపై కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయాల వల్ల బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని చెప్పారు. అయితే ఆరు గ్యారంటీల్లో కొన్ని అమలు అయినప్పటికీ, మరికొన్నిం టిలో ఆలస్యం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోందన్నారు. ము ఖ్యంగా గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, రైతు భరోసా నిధుల విడు దలలో జాప్యం ఉందని విమర్శించారు."రాజకీయాల్లో గౌర వం ముఖ్యమై నది. అభిమానం చంపుకుని కొనసాగడం సా ధ్యం కాదు" అని వ్యాఖ్యానించిన జీవన్ రెడ్డి, పార్టీ బలోపే తానికి కొందరు ఎమ్మెల్యేలను దూరంగా ఉంచాల్సిన అవస రం ఉంద న్నారు.చివరగా,"నేను ఇప్పటికీ కాంగ్రెస్‌లోనే ఉన్నా ను.పా ర్టీని వీడే ఆలోచన లేదు. కానీ ఈ పరిస్థితులకు ప్రధా న కారణం సంజయ్ కుమార్" అని స్పష్టం చేశారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయాలంటూ బిజెపి ఆందోళన

**హిమాయత్‌నగర్ మండల అధికారికి మెమోరాండం సమర్పించిన బిజెపి నేతలు**

జనోదయ : హిమాయత్ నగర్ మార్చి 18

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు స్థానిక మండల హిమాయత్ నగర్ మండల కార్యాలయం ఆందోళన చేశారు. మంగళవారం హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు గూడెపు మాధవి అధ్యక్షతన ఆందోళన చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లంపల్లి ఇంద్రాసేన రెడ్డి పాల్గొన్నారు.స్థానిక మండల అధికారికి స్థానిక బిజెపి నేతలతో కలిసి మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పాలనకు ప్రతీకగా మారిందని విమర్శించారు. తెలంగాణ లో "పేదల నుంచి వ్యాపారవేత్తల వరకు ఎవ్వరూ సంతృప్తిగా లేరన్నారు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలు అమలులో విఫలమయ్యాయి" అని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు వస్తున్నప్పటికీ అవి లక్ష్యానికి చేరడం లేదని ఆరోపించారు. "పథకాల కోసం 50 నుంచి 70 శాతం వరకు కేంద్రం నిధులు ఇస్తున్నా,ఆ డబ్బు వినియోగంపై స్పష్టత లేదు. రాష్ట్రంలో అభివృద్ధి,పెట్టుబడులు,ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు" అని అన్నారు.రియల్ ఎస్టేట్, ఫార్మాస్యూటికల్, డిఫెన్స్, ఐటీ రంగాలకు చెందిన వ్యాపారవేత్త




లను వేధింపులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం లేకపోవడంతో కొత్త పరిశ్రమలు రావడం లేదని తెలిపారు. ఇప్పటికే ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొత్త నగరాలు, మెట్రో ప్రాజెక్టులు ప్రకటించడం ప్రజలను దారి మళ్లించే ప్రయత్నమని విమర్శించారు. రాష్ట్రంలోని ఉద్యోగులకు జీతాల చెల్లింపులపై కూడా సందేహాలు వ్యక్తం చేశారు. పాలనలో పారదర్శకత లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని, రాష్ట్రంలో మార్పు ఖాయమని ఇంద్రాసేన రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పందిర్ల ప్రసాద్, కేశబోయిన శ్రీధర్, నర్సింగ్ గౌడ్, సత్యనారాయణ, సుధాకర్, అభిషేక్, భాను ప్రకాష్, అనిల్ ముదిరాజ్, వాణిశ్రీ,నాగమణి,రాజు గౌడ్,కార్తీక్ ముదిరాజ్,నరేష్ ముదిరాజ్,రాజేష్, మురళీకృష్ణ,తుల్జా తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో గేదె మృతి

జనోదయ : మందమర్రి మార్చి 17

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన ఘటన మండలం లోని సారంగపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పాడి రైతు బుర్ర శ్రావణ్ స్వయం ఉపాధి కోసం గేదెలను పోషిస్తూ పాల వ్యాపారం చేపట్టి కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. గేదెలు పశు గ్రాసం మేత కోసం గ్రామ సమీపం లోని అటవీ ప్రాంతానికి వెళుతున్న తరుణంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ లక్ష రూపాయల పైచిలుకు ఉంటుందని,పాడి పశువులను పోషిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నానని గేదె మృతి చెందడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని,ఈ ప్రమాదం



లో సుమారు లక్ష రూపాయలు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత పాడి రైతు కన్నీటి పర్యంతమయ్యారు. ఇదిలా ఉండగా విద్యుత్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదతీరును పరిశీలించి బాధిత రైతును పరా మర్శించి పూర్తి వివరాలు సేకరించారు.

**బుధవారంకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో**

# దుస్తుల పంపిణీ



జనోదయ, బెల్లంపల్లి, మార్చి 17 :

రంజాన్ పండుగ సందర్భంగా బుధవారం బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అఫ్జల్ పలువురికి దుస్తులను పంపిణీ చేశారు. రంజాన్ పండుగ ను పురస్కరించుకొని దుస్తులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ జయరాం యాదవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ సిలివేరి సత్యనారాయణ, బెల్లంపల్లి టౌన్ జనరల్ సెక్రెటరీ ఆదేపు మహేష్, కాంగ్రెస్ నాయకులు జంజీరాల మనోహర్, రాచకొండ గోవర్ధన్ రావు లు పాల్గొన్నారు.

**సోమేశ్వరాలయంలో**

# ఘనంగా ఉగాది వేడుకలు



జనోదయ : బెల్లంపల్లి, మార్చి 17

బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామంలో గల శ్రీ అన్నపూర్ణ సమేత సోమేశ్వర స్వామి దేవాలయంలో గురువారం పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ అన్నపూర్ణ సమేత సోమేశ్వర దేవాలయం కమిటీ సభ్యులు తెలిపారు. దేవాలయంలో ఉదయం ఎనిమిది గంటలకు దేవతామూర్తులకు అభిషేక కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం ఐదు గంటలకు దశరథం పంతులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు

**చంద్రవెల్లిలో**

# పిచ్చికుక్కల స్వైర విహారం

**గ్రామస్తులపై విచక్షణారహితంగా దాడి**

జనోదయ : బెల్లంపల్లి,మార్చి 17

బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామంలో కొంతకాలంగా పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.గ్రా మంలో ఇప్పటికే పలువురిని దాడి చేసి గాయపరిచాయి. పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తూ గ్రామస్తులపై దాడులకు పాల్పడుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాజాగా మూడు రోజుల కిందట పిచ్చి కుక్కలు గ్రామంలో పలువురిపై దాడి



చేసి విచక్షణా రహితంగా కరిచాయి. పిచ్చి కుక్కల దాడిలో గ్రామానికి చెందిన కొమ్ము మల్లయ్య (65) అనే వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతనితోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది జాడి సిరాజ్ (25), మరో ముగ్గురు చిన్నారులు తీవ్రంగా గాయపడి మూడు రోజులుగా బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికైనా సంబంధి త అధికారులు స్పందించి గ్రామంలో పిచ్చికుక్కల బెడద నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# 12 ఏళ్లుగా మూసీ అభివృద్ధి శూన్యం

మూసీ ప్రక్షాళన వెంటనే చేపట్టాలి..
బఫర్ పేరుతో ఇళ్లను తొలిగించవద్దు
మూసీ సుందరీకరణ కాదు
శుద్ధీకరణ ముఖ్యం: హెచ్‌సిఎఫ్,యుడిఎఫ్

జనోదయ : హైదరాబాద్, మార్చి 18




గత 12 ఏళ్లలో మూసీ నది అభివృద్ధి జరగలేదని, మురుగు సమస్య మరింత పెరిగిందని హైదరాబాద్ సిటిజన్ ఫోరం(హెచ్‌సిఎఫ్)అర్బన్ డెవలప్‌మెంట్ ఫోరం (యుడిఎఫ్) ఆందోళన వ్యక్తం చేశాయి. మూసీ ప్రక్షాళనను తక్షణమే చేపట్టాలని, బఫర్ జోన్ పేరుతో ఇళ్ల తొలగింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశాయి.హైదరాబాద్ సిటిజన్ ఫోరం,అర్బన్ డెవలప్‌మెంట్ ఫోరం సంయుక్తంగా మంగళవారం బాగ్ లింగంపల్లిహెచ్‌సిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యుడిఎఫ్ కన్వీనర్ ఎం.శ్రీనివాస్,హెచ్‌సిఎఫ్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్‌రావు,ప్రధాన కార్యదర్శి వీరయ్య,ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూసీ నది అభివృద్ధిపై ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికలతో పాటు, గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులపై చర్చ జరుగుతున్నప్పటికీ, వాస్తవంగా గత 12 ఏళ్లలో ఎలాంటి పురోగతి కనిపించలేదన్నారు.మూసీలో మురుగు కంపు తగ్గకపోగా,ప్రచారమే పెరిగిందని విమర్శించారు.మూసీ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు, ఖర్చుల వివరాలను వెల్లడిస్తూ, అనేక సంవత్సరాల్లో నిధులు కేటాయించినప్పటికీ ఖర్చులు మాత్రం అతి తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 2017-18 నుంచి 2025-26 వరకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినప్పటికీ, వాటి వినియోగం చాలా తక్కువగా ఉందని తెలిపారు.మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా నది ఇరువైపులా 50 మీటర్ల బఫర్ జోన్ పేరుతో భారీ స్థాయిలో భూసేకరణ చేపట్టి 10,017 ఇళ్లను తొలగించే ప్రణాళిక ఉందని తెలిపారు. ఇందులో 2,166 ఇళ్లు నది పరిధిలో,7,851 ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయని వివరించారు. సుందరీకరణ పేరుతో ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల తొలగింపులు అవసరం లేదని స్పష్టం చేశారు.నదీ ప్రవాహానికి ఆటంకంగా ఉన్న ఇళ్లను తొలగించాల్సి వచ్చినా, బాధితులకు సరైన ప్రత్యామ్నాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.మునుపటి ప్రభుత్వ ప్రణాళికలో 8,594 ఇళ్లను తొలగించి వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని నిర్ణయించినప్పటికీ, అమలులోకి రాలేదని తెలిపారు. ఇళ్ల తొలగింపులపై అప్పటి ప్రభుత్వం ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయలేదని అన్నారు.మూసీ పరిసర బస్తీలు,కాలనీల ప్రజలతో చర్చించి,వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళికలో మార్పులు చేసి అమలు చేయాలని హెచ్‌సిఎఫ్, యుడిఎఫ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు.

# బిసి హాస్టల్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలి

గోపినగర్,బాపునగర్,నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్

జనోదయ : శేరిలింగంపల్లి మార్చి 17



గోపినగర్ లోని శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ , రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ కేశురాంలతో పాటు శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ప్రహరి నిర్మాణం చేపట్టడం లేదని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహానికి రక్షణ లేకపోవడంతో ప్రాంగణం కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బాలుర వసతి గృహం స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గోపినగర్,బాపునగర్,నెహ్రూనగర్ బస్తీల వాసులు పాల్గొన్నారు.

# నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందించాలి

## కలెక్టర్ స్నేహ శబరిష్

జనోదయ : మహబూబాబాద్, మార్చి 17



ఆరోగ్య సమస్యలకు వైద్యం నిమిత్తం ఆసుపత్రికి వచ్చే సామాన్య ప్రజలకు నాణ్యమైన,సత్వర వైద్య సేవలు అందించాలని మహబూ బాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు.మంగళవారం కలెక్టర్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన జనరల్ హాస్పిటల్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హాస్పి టల్ లోనిఉదయం నుండి మధ్యాహ్నం వరకు సుదీర్ఘ సమయం హా స్పిటల్, వార్డులు, పరిసరాలను స్వయంగా పరిశీలించారు. అనం తరం మాట్లాడుతూ...ప్రత్యేకంగా చిన్న పిల్లలు,డయాలసిస్ పేషం ట్స్, తదితర సుదీర్ఘమైన వైద్య సేవల కోసం వచ్చిన వారికి ఆస్పత్రి లో కల్పించిన సౌకర్యాల ద్వారా వైద్య చికిత్సలు అందించాలని, పే షంట్ల సహాయార్థం వచ్చే వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చిన్నపిల్లల కోసం ఆలనా సెంటర్, లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదే శించారు. త్రాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకో వాలని, టాయిలెట్స్, అన్ని వార్డులను ఎప్పటికప్పుడు సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.హాస్పిటల్ లో ఆక్సిజన్, కావలసిన మందులు నిత్యం అందుబాటులో ఉంచుకోవాలని ఆదే శించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి...హాస్పటల్ వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ కచ్చితంగా సమయపాలన పాటించాలని, వారికి కేటాయించిన సమయాలలో వైద్య సేవలు అందించ డం కోసం సిద్ధంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందిం చాలని ఆదేశించారు.హాస్పిటల్ లో పేషెంట్లకు వారి సహాయకులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను నిత్యం పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఆస్పత్రికి వచ్చే పే షెంట్లు వారి బంధువులతో వైద్య సిబ్బంది సేవ భావంతో ఉండాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ వెంకటేష్ లకావత్,డాక్టర్ జగదీష్,డాక్టర్ హర్షవర్ధన్, తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు

# ప్లేట్లు,గిన్నెలు,పలకలు అందజేత




జనోదయ : బెల్లంపల్లి,మార్చి 17

బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి గ్రామపంచాయతీలో గల రెండు అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు గ్రామస్తుడు బత్తుల రమేష్ బుధవారం స్టీల్ ప్లేట్లు, గిన్నెలు, పలుకలను అందజేసి తన ఔన్నత్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధా మల్ల వెంకటి, ఉప సర్పంచ్ తోట రవి, అంగన్వాడి టీచర్ సరిత, వరలక్ష్మి, వార్డు సభ్యులు ఆయిల కృష్ణ, అటకపురం బాపు, ధరణి సత్యనారాయణ, కొల్లూరు విష్ణు, బచ్చలి శంకర్, కొత్తపల్లి మహేందర్, చీకటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట 1 ఇంక్లైన్ గనిని

# సందర్శించిన జిఎం రాధాకృష్ణ



జనోదయ.బెల్లంపల్లి,మార్చి 17

కాసిపేట 1 ఇంక్లైన్ గనిని మంగళవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ సందర్శించారు.అండర్ గ్రౌండ్‌లో పని స్థలాలను,యంత్రాల పనితీరును పరిశీలించారు.కాసిపేట గని అధికారులు,ఉద్యోగులు మరింతగా శ్రమించి వార్షిక లక్ష్యాన్ని చేరుకునేలా ప్రయత్నించాలని సూచించారు. ఉత్పత్తి, రక్షణ, సంక్షేమంపై అధికారులు, కార్మికులు దృష్టి పెట్టాలని కోరారు. జిఎం రాధాకృష్ణ వెంట కాజీపేట గని మేనేజర్ సతీష్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషాన్, సర్వేయర్ ప్రభాకర్ లు ఉన్నారు.

## శానిటేషన్ సిబ్బంది కోసం అనుమతి ఇవ్వండి

మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు
సానుకూలంగా స్పందించిన సీఎం



జనోదయ : హనుమకొండ, హైదరాబాద్, మార్చి 17

హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్,ఇతర పనుల నిర్వహణకు 250 మంది సిబ్బందిని ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించేందుకు మంజూరు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి వినతి పత్రం అందజేశారు. సంబంధిత ఫైల్ ప్రస్తుతం మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల వద్ద ఉన్నందున దానిని ఈ మార్చి నెలాఖరు నాటికి ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ..ఈ నెలాఖరు నాటికి మంజూరు కల్పించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


జనోదయ
2025-12-03
https://epaper.janodaya.com/

మతిలేని మాటలపై మండిపాటు

తెలంగాణలో పవన్ సినిమాలు ఆడనివ్వం : మంత్రి కోమటిరెడ్డి

పవన్ కల్యాణ్‌వి అవివేక మాటలు..క్షమాపణ చెప్పాలి: మంత్రి పొన్నం


2


జనోదయ
2025-12-03
https://epaper.janodaya.com/

ఒంటరిగా గెలవలేక..
తెలంగాణపై ఎందుకు ఏడుపు?

పవన్ వ్యాఖ్యలపై శ్రీనివాస్ గౌడ్ తీవ్ర విమర్శలు

సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో వస్తోన్న నిఖార్సయిన ప్రింటింగ్ పత్రిక




అవసరమైన వార్తలు

అర్థవంతమైన విశ్లేషణలు

అర్థమయ్యే సంపాదకీయాలు

అన్నివర్గాల అంతరంగాలు



చదవండి..
చదివించండి

8074124190
9618616110

తెలుగు దినపత్రిక

janodaya
జనోదయ


హోటళ్లు,బిర్యానీ సెంటర్‌లను

# తనిఖీ చేసిన కమిషనర్

**జనోదయ, బెల్లంపల్లి, మార్చి 17:**



బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఏరియాలో గల పలు హోటళ్లు, టిఫిన్ సెంటర్లను మంగళవారం బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అరేబియన్ క్లాసిక్ నైట్స్ మండి, అబ్దుల్ రెహమాన్ మండి హౌస్,బజార్ ఏరియాలోని వినాయక టిఫిన్ సెంటర్,పలు బిర్యాని హోటళ్ల ను తనిఖీ చేశారు. పరిశుభ్రత పాటించకుండా నిర్వహిస్తున్న పలు హోటళ్లు, టిఫి న్ సెంటర్ నిర్వాహకులకు రూ 20 వేల జరిమానా విధించారు. హోటళ్లు, బిరియాని సెంటర్ల యజమానులు తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని హెచ్చరించారు. పరిశుభ్రత పాటించని హోట ళ్లు, దుకాణాలను స్వాధీనం చేసుకొని మున్సిపల్ 2019 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా రడగంబాల బస్తీలో గల కె.వెంకటరమణ ఇంటి పన్ను సకాలంలో చెల్లించినందున అతని దుకాణాన్ని సీజ్ చేశారు. ఇంటి పన్నులను సకాలంలో చెల్లించాలని కమిషనర్ సంపత్ రెడ్డి కోరారు. తనిఖీల్లో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అపరిశుభ్ర వాటర్ ప్లాంట్ల పై

# “చర్యలు తీసుకోవాలి”

వాటర్ క్యూరింగ్లో జాప్యం వివిధ రోగాల భారిన నగర ప్రజలు
అనుమతులు లేని వాటర్ ప్లాంట్ల పై చర్యలు తీసుకోవాలి



**వరంగల్ జిల్లా ప్రతినిధి : (జనోదయ) మార్చి 17**

గ్రేటర్ వరంగల్ నగరం లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహింస్తున్న వాటర్ ప్లాంట్ల లో ఏ మాత్రం శుభ్ర వాతావరణం కనిపించక పోవడంతో పాటు వాటర్ క్యూరింగ్లో జాప్యం వ్యవహారిస్తుండటంతో నగర ప్రజలు అనేక రోగాల భారిన పడుతున్నారు. ఇదిలా ఉంటే, నగరంలో కొంతమంది వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు సరియైన ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండనే వాటర్ ప్లాంట్ల నిర్వహణ ఎదేచ్ఛగా సాగిస్తున్నారని సమాచారం. ప్లాంట్లలో శుభ్రత పాటించక పోవడంతో పాటు కనీసం వాటర్ క్యాన్ లు ఎప్పటికప్పుడు శుభ్ర పరచడం లేదని ఆవేదన చెందుతున్న నగర ప్రజలు. ఇప్పటికైనా ఇలాంటి వాటర్ ప్లాంట్ల పై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు.

సొతుకు ఉదయ్‌ని పరామర్శించిన

# కాంగ్రెస్ నాయకులు





**జనోదయ, మందమర్రి మార్చి 17:**

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ సేవాదళ్ నాయకుడు సొత్కు ఉదయ్ నీ పట్టణ కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు.పని నిమిత్తం మంచిర్యాలకు వెళుతున్న క్రమంలో మండలం లోని పులిమడుగు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలు కాగా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందారు. ప్రమాద విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, మంకు రమేష్,రాకం సంతోష్,ఎర్ర రాజు, నేరువట్ల శ్రీనివాస్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు గడ్డం రజనీలు బాధితుడిని పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.